

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## ప్రభుత్వ పథకాలే చేరికలకు మూలం..

**-నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పర్చుకునేందుకు కారెక్కుతున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం తెల్కపల్లి మండలంలోని పెద్దపల్లి గ్రామానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాభి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందని, పేదలను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి కులాల వారిగా అభివృద్ధి పరుస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నారని పేర్కొన్నారు. తాండలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా నిధులను మంజూరు చేయడం విశేషమన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోనే కాదు... భారతదేశంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వం లో మేమందరం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పార్టీలో చేరిన వారిలో నరసిం హ, ముత్యాలు, వెంకటయ్య, సుఖవుట్ల వెంకటయ్య, వినోద్, శ్రీనివాసులు, రవి, ఈశ్వ రయ్య, రమేష్, వెంకటయ్య, గోపి, కుర్మయ్య, సుధాకర్, నిరంజన్, పర్వతాలు, జనార్ధన్, రాములు, స్వామి, పెద్ద మల్లేష్, బొందయ్య, శేఖర్, పర్వతాలు, శేఖర్, సురభి రవి, తిరుపతయ్య, శ్రీనివాసులు, సందు శ్రీను, సైదులు, ఊషన్న, వెంకటేష్, విష్ణు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

## బీచుపల్లిలో పూజలు నిర్వహించిన మహబూబ్‌నగర్, గద్వాల జిల్లా జడ్జిలు..



ఆంజనేయస్వామి ఆలయ సన్నిధిలో జిల్లా జడ్జి కుషా కుటుంబ సభ్యులు



గద్వాల జిల్లా ప్రిన్సిపాల్ జడ్జిని పూల బొకె అందజేస్తున్న కమాండెంట్ సాంబయ్య

**ఇటిక్యాల, జూలై 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని ఆంజనేయస్వామి ఆలయాన్ని ఆదివారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జడ్జి సంధ్యారాణి శ్రీహరి దంపతులు అదేవిధంగా గద్వాలజిల్లా ప్రిన్సిపాల్ జడ్జి కుషా కుటుంబ సభ్యులతో వేర్వేరుగా ఆలయంలో పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈసందర్భంగా గద్వాలజిల్లా ప్రిన్సిపాల్ జడ్జి కుషా కుటుంబ సభ్యులు మండల పరిధిలో గల ఎర్రవల్లి చౌరస్తాలో ఉన్న పదవ బెటాలియన్‌ను సందర్శించగా కమాండెంట్ సాంబయ్య పూలబొకే అందించి సాదరంగ ఆహ్వానించారు. అనంతరం వారితో బెటాలియన్ ఆవరణలో మామిడి మొక్కను నాటించారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ సాంబశివరావు, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు వెంకటేశ్వర్లు, గోపాల్, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ సుధీర్, ఆలయ అర్చకులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం..

**-బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**

**కల్వకుర్తి, జూలై23 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పేర్కొన్నారు. పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న సమ్మె ఆదివారానికి 18వ రోజుకు చేరుకుంది. పంచాయతీ కార్మికుల సమ్మెకు బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొని సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 50వేలమంది కార్మికులు 18 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వాని చలనం లేదన్నారు. సమ్మెకు నెల రోజుల నుంచి కలెక్టర్, డీపీఓ, కమిషనర్లకు వినతులు అందించిన ఎలాంటి స్పందన రాకపోవడంతో సమ్మెకు పంచాయతీ కార్మికులు పూనుకున్నారన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, పంచాయతీ కార్మికులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు

## రెండు పడకల గదులు ఇచ్చి అండగా నిలిచారు..

**మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మా కుటుంబాలను ఆదుకున్నారు..**

**చిన్నారుల చావును కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేయాలని చూసింది**

**చిరుమల్ కుచ్చతండాలో ఇటీవల నీటి గుంతలో పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన బాలుర తల్లిదండ్రులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 23 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వి. శ్రీనివా స్‌గౌడ్ దేవుడిలా తమ కుటుంబాలను ఆదుకున్నారని మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం చిరు మల్‌కుచ్చ తండాలో (మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ 15వ వార్డు పరిధి) ఇటీవల నీటి గుంతలో పడి ప్రమాదవశాత్తు మృతిచెందిన గణేష్, శివ అనే చిన్నారుల తల్లిదండ్రులు తెలిపారు. తమ ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న మంత్రి రెండు కుటుంబాలకు రెండు డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఇచ్చి తమకు అండగా నిలిచారని వారు వెల్లడించారు. ప్రమాదవశాత్తు తమ పిల్లలు చనిపోతే కాంగ్రెస్ పార్టీ నేతలు తమను రాజకీయంగా వాడుకుని అధికార పార్టీని ఇబ్బంది పెట్టాలని ప్రయత్నించారని మృతి చెందిన చిన్నారుల తల్లిదండ్రులు కేలూత్ గోపి, శాంతిభాయ్, ముడావత్ రవి, సోనిబాయి వల్లెడించారు. ప్రమాదవశాత్తు జరిగిన ఘటనను కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా వాడుకోవాలని చూసింది. కాని కనీసం తమకు ఒక్కపైసా సాయం చేసిందేమి లేదని వారు వివరించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఇచ్చి తమకు అండగా నిలిచినందుకు మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.





**కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేసింది...**

**కేలూత్ గోపి, చిరుమల్ కుచ్చతండా**

ఈ నెల 11వ తేదీన నా కుమారుడు గణేష్ రవి కుమారుడు శివ ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి మృతి చెందారు. బాధతో రోడ్డుపై మేము నిరసన తెలిపాం. దీన్ని అవకాశంగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు మమ్మల్ని తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించారు. కానీ వారు మాకు కనీసం ఒక్క రూపాయి కూడా సాయం చేయలేదు. వారు రాజకీయం చేస్తున్నారని మాకు అర్థమైంది. వెంటనే వారికి దూరంగా ఉన్నాం. మా పిల్లలు చనిపోయారని తెలుసుకుని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆసుపత్రికి వచ్చి పరామర్శించారు. ఆ తర్వాత మమ్మల్ని పిలిపించుకుని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించారు. మాకు అన్ని విధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. దయచేసి కాంగ్రెస్ నాయకులు వారి రాజకీయాలకు మమ్మల్ని బలి చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

**కనీసం ఉండేందుకు ఇల్లు కూడా లేని దుస్థితి...**

**ముడావత్ సోనీభాయి, చిరుమల్‌కుచ్చ తండా**

మా కుమారుడు శివ చనిపోయిన బాధలో మేమున్నాం. కానీ కాంగ్రెస్ నాయకులు దీన్ని రాజకీయం చేసేందుకు వాడుకోవాలని చూశారు. ఎవరూ మాకు పైసా సాయం చేసింది లేదు. కనీసం ఉండేందుకు ఇల్లు కూడా లేని మా పరిస్థితి దయనీయంగా ఉందని తెలుసుకుని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మమ్మల్ని పిలిపించి మాకు డబుల్ బెడ్‌రూం ఇంటిని కేటాయింపజేశారు. ఉపాధిని కూడా కల్పిస్తామని మాకు హామీ ఇచ్చారు. మా యోగక్షేమాలపై ఎంతో శ్రద్ధ చూపించారు. కానీ ప్రతిపక్షాలు మా పిల్లల చావును కూడా రాజకీయాలకు వాడుకోవడం దురదృష్టకరం.

## నడిగడ్డ బంగ్లా రాజకీయాలపై రేవంత్ ఫైర్

**గద్వాల ప్రతినిధి, జూలై 23 ప్రభాతవార్త :** గాంధీభవన్ సాక్షిగా గద్వాల రాజకీయం బంగ్లాకు బంది అయిందంటూ వ్యాఖ్యలు చేసిన తెలంగాణ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి. 1999 గద్వాల సామాజిక వర్గానికి చెందిన బడుగు బలహీన వర్గాల పెద్ద దిక్కుగా గట్టు భీముడు ఎమ్మెల్యేగా పోటీలో విజయం సాధించాడని, 2023లో అదే బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సరిత మహిళా నాయకురాలు నడిగడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి మీరందరు నడుముగట్టి గద్వాల గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడించాలని మీరందరూ వచ్చినందుకు మీకందరికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ రుణపడి ఉంటామని, ఐకమత్యంతో సాధిస్తుందని గాంధీభవన్ సాక్షిగా రేవంత్‌రెడ్డి జోస్యం చెప్పారు.



మాట్లాతున్న రేవంత్‌రెడ్డి

## మహబూబ్‌నగర్‌లో సాయిచంద్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం..

- ఆయన పేరిట కళాకారుల భవనం నిర్మిస్తాం..
- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సాయిచంద్ సంస్మరణ సభ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 23, ప్రభాతవార్త :** తెలంగాణ సాయిచంద్ లాంటి గొప్ప కళాకారుడికి కోల్పోయిందని, ఇది ఎంతో బాధాకరమైన సంఘటన అని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాసగౌడ్ అన్నారు. సాయిచంద్ భార్యకు కార్పొరేషన్ పదవీ ఇచ్చి ఆయన కుటుంబానికి కేసీఆర్ అండగా నిలిచారని పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో టీఎన్‌జీవో భవన్‌లో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాయిచంద్ సంస్మరణ సభకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సాయిచంద్ జ్ఞాపకార్థం జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని , కళాకారుల కోసం ఆయన పేరిట భవనం ఏర్పాటు చేస్తామన్నారు. అర్హులైన కళాకారులకు డబుల్ బెడ్రూం అందజేస్తామన్నారు. రాష్ట్ర సాధనలో సాయిచంద్ పాత్ర ఎంతో విలువైనదన్నారు. సాయి లేడంటే ఇప్పటికీ నమ్మశక్యంగా లేదని, యావత్ తెలంగాణ అతడిని ఎప్పటికీ మర్చిపోదన్నారు. సీఎం కేసీఆర్ సభ ఉందంటే సాయిచంద్ పాట తప్పనిసరి ఉండాల్సిందే అన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న సాయిచంద్ ఎదుగుదలను చూసి దేవుడు ఈర్ష్యతో ఆయనను తీసుకుపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై జైతెలంగాణ, జై కేసీఆర్, జై సాయిచంద్ అని నినదించాలన్నారు. సాయిచంద్ పార్టీ కోసం తన చివరి నిమిషం వరకు కష్టపడ్డాడని, తన గళాన్ని వినిపించి ఎంతో మంది హృదయాలను కదలించాడని చెప్పారు. రాష్ట్ర క్షేమాన్ని కాంక్షించే కళాకారులంతా బీఆర్ఎస్‌కు అండగా నిలిచి చివరి సాయిచంద్ ఆశయాన్ని కొనసాగించాలని మంత్రి కోరారు. అర్హులైన కళాకారులందరికీ రెండు పడక గదుల ఇల్లు ఇచ్చి ఆదుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్, మున్సిపల్ ఛైర్మన్ కేసీ నర్సింహులు, సాయిచంద్ తండ్రి వెంకట్రాములు, ప్రముఖ న్యాయవాది బెక్కెం జనార్దన్, రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు టంకరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎదిర నరసింహులు, గౌరవాధ్యక్షుడు బి రవిశంకర్, కవి వన్నాడ అంజన్న, జంబులయ్య, కిరణ్, ఎర్ర నరసింహ, ఎర్రబాలయ్య మునిమోక్షం కేశవులు పాల్గొన్నారు.



సాయిచంద్ చిత్రపటం వద్ద నివాళులరిపస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బండ ప్రకాశ్




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## కూరగాయల విక్రయదారులకు గొడుగులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**మంత్రి కెటిఆరే ఆదర్శంగా నాలుగేళ్లుగా ఎమ్మెల్యే ఆల గిఫ్టల పంపిణీ**

**భూత్పూర్‌లో అడ్వాన్స్‌గా కెటిఆర్ జన్మదిన వేడుకలు...ఎమ్మెల్యే స్వీట్ల పంపిణీ**

**భూత్పూర్, జూలై 23 ప్రభాతవార్త :** రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు 24న జరిపే జన్మదినాన్ని పురస్కరించుకుని ఒకరోజు ముందుగా ఆదివారం భూత్పూర్ చౌరస్తాలో స్థానిక మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. గడిచిన నాలుగేళ్లగా మంత్రి కెటిఆర్ ఆదేశాల మేరకు జన్మదినానికి వృథాగా డబ్బులు ఖర్చు చేయకుండా పేదలకు తోచిన కానుకల ద్వారా ఇతోధిక సేవలందించాలని పేర్కొనడంతో మంత్రి మాటల్ని ఆదర్శంగా తీసుకున్న ఎమ్మెల్యే ఆల నియోజకవర్గంలో నాలుగేళ్లగా గిఫ్ట్ ఎ స్మైల్ పేరిట తనవంతు సహకారం అందిస్తున్నారు. ఆదివారం ఎమ్మెల్యే భూత్పూర్‌లో కేక్‌కట్ చేసి అనంతరం నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు స్వీట్లు పంచిపెట్టారు. రోడ్డు పక్కల కూరగాయలు అమ్మే వీధి విక్రయదారులకు గిఫ్ట్ ఎ స్మైల్ పేరిట ఉచితంగా గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ మంత్రి కెటిఆర్ తన బర్త్‌డేను మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, అభిమానులు ఆర్భాటాలకు తావివ్వకుండా, సాధ్యమైనంత వరకు నిరుపేదలకు ఇతోధిక సేవలందించాలని సూచించారని పేర్కొన్నారు. తనవంతు సహాయంగా తనవంత సహకారం అందిస్తున్నానని చెప్పారు. తొలేడాది ఖానాయపల్లిలో ఓ వికలాంగుడికి గిఫ్ట్ ఎ స్మైల్ కింద రూ. 2.50 లక్షలు వెచ్చించి కృత్రిమ చేయి అమర్చామని, మరుసటేడాది ఉంద్యాలలో ఎంతో మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ల ద్వారా కుట్టు నేర్పుతున్న ఓ స్వచ్చంద కార్యకర్తకు రూ. 2.50 లక్షలు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. కిందటేడాది రూ. 21 లక్షలతో గిఫ్ట్ ఏ స్మైల్ కింద అంబులెన్స్ కానుకగా ఇచ్చినట్లు చెప్పారు. ఈ ఏడాది భూత్పూర్ చౌరస్తాలో రోడ్డు పక్కల ఎండ, వానలకు తడుస్తూ కూరగాయలు అమ్ముకునే వీధి విక్రయదారులకు గొడుగులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. యువ నేతకే టిఆర్ ఆయురారోగ్యాలతో వందేళ్ల బతకాలని కోరుకుంటున్నానని చెప్పారు. అనంతరం చౌరస్తాలోని అంగడిలో కూరగాయలు అమ్మే మహిళలకు గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు మానెమోని సత్యనారాయణ, సింగిల్ విండో ఛైర్మన్ అశోక్‌రెడ్డి, ముడా డైరెక్టర్లు సత్తూరు చంద్రశేఖర్‌గౌడ్, మూసాయిలు, మార్కెట్ కమిటి మాజీ వైస్ ఛైర్మన్ సత్తూరు నారాయణగౌడ్, నాయకులు టి. మురళీధర్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, మేకల సత్యనారాయణ, బోరింగ్ నర్సింహులు, గడ్డం రాములు, సత్తూరు అశోక్‌గౌడ్, గడ్డం యాదయ్య, గడ్డం ప్రేమ్, సత్తూరు సురేష్‌గౌడ్, బజార్ పరశురాం, గడ్డం భీమస్వామి, మాల వెంకటేష్, ఆగిరి సత్యం, సత్తూరు రాకేష్‌గౌడ్, గడ్డం మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



కూరగాయల విక్రయదారులకు గొడుగులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆల

## అలంపూర్‌లో బలపడుతున్న కాంగ్రెస్ పార్టీ..!

**ఏడు మండలాల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికు**

**సాదరంగా ఆహ్వానిస్తున్న ఏఐసిసి కార్యదర్శి**

**అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్**

**వచ్చే ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్‌దేనని**

**చర్చించుకుంటున్న ప్రజలు**

**ఇటిక్యాల, జూలై 23 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉందనేది వాస్తవం. అలంపూర్ నియోజకవర్గం 2009, 2014లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలుగా అబ్రహాం, సంపత్‌కుమార్‌లు గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే 2018 ముందస్తు ఎన్నికల్లో మాత్రం టిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా అబ్రహాం రెండవసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కానీ అలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందన్నడానికి 2009, 2014 ఎన్నికల్లో నిదర్శనం. 2 నెలల క్రితం కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అప్పటినుంచి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుండగా ఆ దిశగానే అలంపూర్ నియోజకవర్గంలోని 7 మండలాలకు చెందిన ప్రజలు ఆయా పార్టీలకు చెందిన యువత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకుల సహకారంతో ఎస్సీ, బిసి, మైనార్టీ, యువత ఇతర వర్గాలకు చెందినవారు ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సమక్షంలో రోజువారిగా పార్టీలోకి చేరుతుండడంతో వారిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికార బిఆర్ఎస్ పార్టీ 9 సంవత్సరాలుగా ప్రభుత్వ పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందకపోవడం అంతేకాక ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల అలంపూర్ నియోజకవర్గంలోని ప్రజలు విసుగు చెందడం, అంతేకాక మరో 4 నెలల్లో ఎన్నికలు సమీపిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ప్రజలకు, రైతులకు, నిరుద్యోగ యువతకు మేలు జరిగే పలు మేనిఫెస్టోలను ప్రకటించడం వల్ల ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందనే ధీమాతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తుండగా ఆ దిశగానే కాంగ్రెస్ పార్టీలోకి చేరికలను బట్టి చూస్తుంటే ఇట్టే తెలుస్తుంది. కాగా 2009వ సంవతనరంలో అసెంబ్లీ పునర్విభజనలో భాగంగా అలంపూర్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్ కావడంతో 2009 ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేగా అబ్రహాం, 2014 ఎన్నికల్లో ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. 2018 ముందస్తు ఎన్నికల్లో భాగంగా ఎన్నికల సమయంలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు పథకం ప్రవేశపెట్టి ఎన్నికల సమయంలో రైతుల అకౌంట్లో వేయడంతో టిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా అబ్రహాం గెలుపొందడం జరిగింది. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి 9 ఏళ్లుగా రైతులకు ఇచ్చిన రుణమాఫీ అమలు చేయకపోవడం, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఒక్కరికి కట్టించకపోవడం, దళితులకు మూడెకరాల భూపంపిణీ చేపట్టకపోవడం. దళితబంధు పథకం. మొదటి విడతలో నియోజకవర్గానికి 100 మందికే పంపిణీ చేయడం అందులో ఎమ్మెల్యేకు నచ్చిన వారికి ఇవ్వడం, అలాగే బిసిల కులవృత్తుల వారికి కూడా 1 లక్ష రూపాయల పథకం అందరికి అందే సూచనలు లేకపోవడం అదేవిధంగా అలంపూర్ నియోజకవర్గంలో 2018 ఎన్నికల సమయంలో తూతూ మంత్రంగా తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం ప్రారంభించడం అప్పటినుండి తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం రెండవ దశ పనులు చేపట్టకపోవడం ఆ పథకం ద్వారా మూడు రిజర్వాయర్లు నిర్మించకపోవడం ఆర్డీఎస్ ప్రాజెక్టు ద్వారా చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అందించకపోవడం వంటి అంశాలు అలంపూర్ నియోజకవర్గంలో రైతులు ప్రజలు యువత బేరీజు వేసుకుంటున్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులను ప్రజలను, యువతను పథకాల పేరుతో మోసం చేస్తుందనే భావనకు వచ్చిన అలంపూర్ నియజకవర్గంలోని ప్రజలు సాధారణ ఎన్నికలు సమీపిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుండడంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు. ఆ దిశగానే ప్రతిరోజు పార్టీలోకి చేరికలు ఊపందుకుంటున్నాయి. ప్రధానంగా అలంపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోటలో మరోసారి ఎమ్మెల్యేగా సంపత్‌కుమార్ గెలిచే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని ఎక్కడ చూసినా ఏ రచ్చబండలోనైనా మేధావులు ప్రజలు, రైతులు, యువత అన్ని వర్గాలకు చెందినవారు చర్చించుకుంటున్నారు. రాబోయే రెండు నెలల్లో అలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు ఉండే అవకాశాలు ఉంటాయని కాంగ్రెస్ నాయకులు ధీమాగా ఉన్నారు.



బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపిటిసి చెన్నిపాడు రాముడు వారం రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలోకి చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ (ఫైల్)

## 5నిమిషాలు పడుతూ..10నిమిషాలు ఆగుతూ..

- ముసురు వానతో ప్రజల ఇబ్బందులు..
- పలు చోట్ల కాలనీలు జలమయం - ఉప్పొంగుతున్న దుందుభి



కోడ్గల్‌లో ఉప్పొంగి ప్రహిస్తున్న దుందుభి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 23, ప్రభాతవార్త :** గత నాలుగు రోజులుకు ఎడతెరపి లేకుండా వర్షాలతో జనాలు ఇబ్బందులు పడ్డారు. మూడు రోజులు మోస్తరు నుంచి పలుచోట్ల భారీ వర్షం కురువగా ఆదివారం ఉదయం నుంచి ముసురు వాన కురుస్తున్నది. కొద్దిసేపు పడుతూ, మరింత సేపు ఆగుతూ ముసురు వాన కురియడంతో జనాలు ఇబ్బందులు పడ్డారు. చలిగాలులు కూడా వీయడంతో ఇండ్ల నుంచి బయటకు వెళ్లలేకపోయారు. దీనికితోడు రోడ్లపైకి వర్షపు నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మహబూబ్‌నగర్ బైపాస్ రోడ్డుపై నీరు చేరడంతోపాటు. రవీంద్రనగర్‌తోపాటు పలు లోతట్టు కాలనీకు నీళ్ల చేరడంతో నానా అవస్థలు పడ్డారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని పలు కాలనీలు జలమయమయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లా మీదుగా ప్రవహించే దుదుంభి వాగు ఉప్పొంగింది. జడ్చర్ల మండల పరిధిలోని కోడ్గల్‌లో దుందుభి పరవళ్లతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు వరద చేరడంతో దుందుభి ఉప్పొంగి ప్రవహించడంతో చెక్ డ్యాంలు అలుగులుపారాయి.

**వర్షపాతం నమోదు ఇలా..**

ఆదివారం ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. కోస్గిలో 15.5మి.మీ., గండీడ్‌లో 12.8మి.మీ., నవాబుపేట, కొల్లూరులో 8.5మి.మీ., కోయిలకొండలో 4.8మి.మీ., దామరగిద్ద 4.5మి. మీ., కోడేరు 4.0మి.మీ., పెద్దకొత్తపల్లి 3.8మి.మీ., మదూనదరు 3.5మి.మీ. వర్షపాతం నమోదైంది.



మహబూబ్‌నగర్ బైపాస్‌రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

# అవసరమైతే రాష్ట్ర సచివాలయం ముట్టడిస్తాం..

- గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణచారి
- గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి
- కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి



**వీపనగండ్ల, జూలై 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం, సీఐటీయు ఆధ్వర్యంలో, వీపనగండ్ల మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో ధర్నా నిర్వహించారు. గ్రామ పంచాయతీ యూనియన్ సీఐటీయు జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ చారి మాట్లాడుతూ...స్వచ్ఛ తెలంగాణలో క్రియాశీల పాత్ర పోషిస్తు ప్రజలు ఆరోగ్యంగా ఉండడం కోసం తమ ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు 11వ పీఆర్‌సీ జీవో నంబర్ 60 ప్రకారం సఫాయి కార్మికులకు రూ. 15,600, కారోబార్ బిల్ కలెక్టర్, ట్రాక్టర్ డ్రైవర్లకు రూ.19,500 వేతనం ఇవ్వాలని, ప్రమాద బీమా రూ.10 లక్షలు, సాధారణ మరణానికి రూ.5 లక్షలు బీమా కట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర బీజేపీ 17 డిమాండ్లతో గత కొంతకాలంగా ప్రభుత్వానికి విన్నవించుకున్న ఈ ప్రభుత్వం ఇలాంటి చలనం లేకుండా వ్యవహరించడంతో అనివార్యంగా జూలై 6వ తేదీ నుండి సమ్మె చేస్తున్నామని వారు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తు రాష్ట్ర శాసన సభ తీర్మానం చేయాలని, రాష్ట్రంలో ఉన్న 50వేల మంది పంచాయతీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016 అక్టోబర్ 26 తీర్పు ఇచ్చిన రాష్ట్రంలో అమలు చేయలేదని వారు తెలిపారు. సఫాయి కార్మికులు సిఫాయిల్లా ఉద్యమిస్తే తప్పా సమస్యలు పరిష్కారం కావని అన్నారు. సమస్యలు పరిష్కరించని యెడల రాష్ట్రవ్యాప్తంగా కార్మికులను సమీకరించి రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికులు కృష్ణారెడ్డి, బాలకృష్ణ, చిన్నమ్మ, రాములు, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు అభిమన్యురెడ్డి ఆర్థికసాయం..



**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 23, ప్రభాతవార్త :** రాజాపూర్ మండలం మోత్కులకుంట తండా గ్రామపంచాయతీ తండాలోని మర్రిబాయి తండాకు చెందిన కేతావత్ చాంది (60) అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువతనేత, ఎంపీటీసీ చించోడ్ అభిమన్యురెడ్డి చాంది అంత్యక్రియల నిమిత్తం రూ.5వేల ఆర్థికసాయం ప్రకటించాడు. ఈమేరకు అభిమన్యురెడ్డి యువసేన సభ్యులు ఆదివారం మర్రిబాయి తండాకు చేరుకొని బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థికసాయం అందించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మోత్కులకుంటతండా సర్పంచ్ సభావత్ రవినాయక్, కేతావత్ వచ్యానాయక్, కేతావత్ సక్రు నాయక్, టీక్యానాయక్, తావర్యనాయక్, యువసేన నాయకులు పాల్గొన్నారు.

# ఒక్కసారి ఎల్లేని గెలుపు కొల్లాపూర్ అభివృద్ధి చేసుకుందాం

- రాష్ట్ర, జిల్లా మహిళా నాయకురాలు రోజా రమణి , కల్పనారెడ్డి



**వీపనగండ్ల, జూలై23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు కొల్లాపూర్ నియోజకవర్గ ఎల్లేని సుధాకర్ రావు ఆదేశానుసారం భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడకు కమలం గుండె గుండెకు ఎల్లేని కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే రోజా రమణి, కల్పనారెడ్డి మాట్లాడుతూ... నీతి నిజాయితీ నిబద్ధత కలిగి గొప్ప ఆశయంతో మన ప్రగతి కోరి మన ఎల్లేని సుధాకర్ రావుకు ఒక్క అవకాశం ఇచ్చి మన కొల్లాపూర్‌ను అన్ని రంగాలలో సంపూర్ణ అభివృద్ధి కోసం బాటలు వేసుకుని దేశంలోనే అగ్రగామిగా నిలిపే మహాయజ్ఞంలో ఒక్కసారి ఎల్లేని గెలుపు కొల్లాపూర్ అభివృద్ధికి మలుపు ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోండి

**జిల్లాఘణపురం, జూలై23, ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2023-24 సం.లో పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో విజయ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో విజయ్ కుమార్ మాట్లాడుతూ... 5 ఎకరాలలోపు రైతులు అర్హులు ప్రభుత్వం చిన్న సన్నకారు రైతులకు మంచి అవకాశం , పూర్తి సబ్సిడీతో పండ్ల తోటలు వేసుకోవచ్చు మూడేళ్ల వరకు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు సాయం అందనుంది. ఉద్యానవన శాఖ ద్వారా మైక్రో ఇరిగేషన్ ఉంటుంది. అర్హులైన రైతులు ఎస్సీ, ఎస్టీ, చిన్న , సన్నకారు రైతులు 10 ఎకరాలు మాత్రమే కలిగి ఉండాలి. చిన్న సన్నకారు రైతులకు 5 ఎకరాలు మాత్రమే కలిగి ఉండాలి. ఉపాధి జాబ్ కార్డు కలిగి ఉండాలి. బోరు బావి కలిగి ఎలక్ట్రిసిటీ ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకునేందుకు దరఖాస్తు పత్రం, పట్టా పాసు బుక్, బ్యాంకు అకౌంట్ , ఆధార్ కార్డు , ఉపాధి హామీ జాబ్ కార్డు జిరాక్స్ పత్రాలు , పాస్ ఫోటోలుగ్రామ పంచాయతీ పంచాయతీ సెక్రటరీ, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ , ఏఈవో, ఏపీవో, ఈజీఎస్, అందజేయాలన్నారు.

# పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు చేసుకోవాలి

మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి



**లింగాల, జులై 23 ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2023,24 సంవత్సరంలో పండ్ల తోటల పెంపకానికి ఆసక్తి గల దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిని నాగార్జునరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, చిన్న,సన్నకారు రైతులు 5 ఎకరాలలోపు ఉన్న పట్టాదారులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. (మొత్తం కుటుంబ సభ్యులది కలిపి), ఉపాధి జాబ్‌కార్డు కలిగి ఉండి, బోరు బావి ఉన్న విద్యుత్ సౌకర్యం కలిగి ఉండాలన్నారు. రైతుకు కావలసిన కాగితాలు రైతు దరఖాస్తు పత్రం,పట్టాదారుని పాస్ పుస్తకం జిరాక్స్, బ్యాంక్ బుక్ అకౌంట్ జిరాక్స్, ఆధార్ కార్డు, జాబ్‌కార్డు, పాన్‌కార్డు, పాస్ ఫోటోలు గ్రామ పంచాయతీ తీర్మాణం తీసుకుని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శికి, వ్యవసాయ విస్తరణ అధికారికి, ఏపిఓ కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రైతులు పండ్ల తోటలపై ఆసక్తి చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.12 రకాల పండ్ల,పూలమొక్కలను జాతీయ ఉపాధి హామీపథకం కింద ఇవ్వడం జరుగుతుందన్నారు. తోటలు పెంచుకోవడానికి గుంతలు తీయుటకు, మొక్కలు నాటడానికి, మొక్కకు ఊతకర్ర కట్టడానికి, మొక్క కొనుగోలుకు, ఎరువులు వేయడానికి, నెలనెల పర్యవేక్షణ చేయుటకు, ఇలా 1 నుండి 3 సంవత్సరాల యాజమాన్యం డబ్బులు 100శాతం ఉపాధి హామీ పథకం నుండి ఇస్తారని తెలిపారు.

# ట్రైబల్ మహిళలపై అత్యాచారం,
# హత్య చేస్తే చూస్తూ ఊరుకుంటారా..

క్రైస్తవుల ఆధ్వర్యంలో ర్యాలీ

**ఉండవెల్లి, జులై 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని తక్కశిల గ్రామంలో క్రైస్తవుల ఆధ్వర్యంలో మణిపూర్ రాష్ట్రంలో జరిగిన మహిళల అత్యాచారం దారుణమని శాంతి ర్యాలీ చేయడం జరిగింది. సంఘ కాపరి జయమ్మ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మైతీలు, కుక్కిల జాతుల మధ్య వైషమ్యాలను పెంచి రాజకీయ ప్రయోజనాల కోసం రావణకాష్టంగా మార్చిన చర్యలు దేశంలో అత్యంత హృదయ విదారక, యావత్తు దేశం తల దించుకునేలా ఉన్నాయని సంఘ కాపరి జయమ్మ విమర్శించారు. దేశంలో ఇంత దారుణమైన ఇలాంటి సంఘటనలు ఎన్నడ చూడలేదన్నారు. రెండు జాతుల మధ్య వైషమ్యాల వలన మహిళలను నగ్నంగా , క్రూరంగా హింసించి అత్యాచారం, హత్య చేసి బహిరంగంగా చంపడం వరకు వచ్చిందంటే దేశం ఎటు పోతుందో ఈ పాలకుల విధానాల వల్ల అర్థమవుతుందన్నారు. దళితులన్న, గిరిజనులన్న, ముస్లింలన్న, క్రైస్తవులన్న, అణగారిన వర్గాలన్నా ఎందుకు వివక్షత చూపుతున్నారని దీనికి ప్రధానమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మణిపూర్‌ను శాంతింపజేసి ప్రజలను కాపాడాలన్నారు. అందరికి రక్షణ కల్పించి అల్లర్లకు, అరాచకాలకు కారణమైన మహిళలపై హత్య, అత్యాచారాలకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మనోహర్‌బాబు, జయమ్మ పాల్గొన్నారు.



# గుడ్డు మార్క్..!

- కోడిగుడ్లపై బ్లూ, గ్రీన్, రెడ్ ముద్రలు - విడతల వారీగా గుడ్ల సరఫరా
- లబ్ధిదారులకు నాణ్యమైన గుడ్లను అందించేందుకు కృషి
- అంగన్వాడీ కేంద్రాల నుండి పక్కదారి పట్టకుండా చర్యలు





కోడిగుడ్లపై బ్లూ, గ్రీన్, రెడ్ ముద్రలు వేసిన దృశ్యం

**వనపర్తి వైద్య విభాగం, జులై23, ప్రభాతవార్త:** గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల పోషక ఆహారం కోసం ప్రభుత్వం ఎన్నో రకాల చర్యలు చేపట్టింది. అందులో ముఖ్యమైనది అంగన్వాడీ కేంద్రాలలో కోడి గుడ్లు అర్హులకు అందజేస్తున్నారా, అందులో నాణ్యత ఉంటుందా, కొంతమంది అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు , ఆయాలు ప్రభుత్వం సరఫరా చేసిన గుడ్లను పక్కదారి పట్టిస్తున్నారనే విమర్శలు వస్తున్న నేపథ్యంలో సమగ్ర శిశు సంక్షేమ శాఖ చర్యలు చేపట్టి కోడిగుడ్లపై ప్రత్యేక ముద్ర వేసి అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తుంది. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అయినా కోడిగుడ్లను సంబంధిత టీచర్లు, ఆయాలు సరిచూసుకోవాల్సి ఉంటుంది. బరువు 45 గ్రాముల నుండి 50 గ్రాముల వరకు ఉండాలి. నాణ్యమైన గుడ్లను లబ్ధిదారులకు అందించే పూర్తి బాధ్యత అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపైనే ఉంటుంది.

**విడతల వారీగా గుడ్ల సరఫరా..**

విడతల వారీగా ఒక్కొక్క రంగుతో కోడిగుడ్లను ముద్ర వేసి సరఫరా చేస్తున్నారు. జూలై నుండి ఫిబ్రవరి వరకు నెలకు రెండు విడతలుగా సరఫరా చేస్తారు. వేసవిలో గుడ్లు త్వరగా పాడయ్యే అవకాశం ఉండడంతో మార్చి నుంచి జూన్ వరకు మూడు దఫాలుగా గుడ్లను సరఫరా చేస్తున్నారు. వేసవిలో అందించే గుడ్లపై నీలం, ఎరువు, ఆకుపచ్చ రంగులు, చలికాలం వర్షాకాలంలో అందించే గుడ్లపై నీలం, ఎరుపు రంగులతో సప్లయ్ చేస్తున్నారు అధికారులు.

**జిల్లాలో ప్రతి నెల 6 లక్షల గుడ్ల పంపిణీ**

జిల్లాలో ప్రతి నెల అంగన్వాడీ కేంద్రాల ద్వారా సుమారు 6 లక్షల గుడ్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో 589అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 2483 మంది గర్భిణీలు, 1844 మంది బాలింతలు,ఏడునెలలనుండి మూడు సంవత్సరాలు గల పిల్లలు 13623 మంది కాగా మూడు సంవత్సరాల నుండి ఏడు సంవత్సరాల వయసు గల పిల్లలు 9526 మంది ఉన్నారు. వీరందరికీ అంగన్వాడీ కేంద్రాలలో కోడి గుడ్డుతో పాటు పోషకాహారం అందిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రానికి రానివారికి నెలలో రెండుసార్లు ఆరు గుడ్ల చొప్పున అందజేస్తున్నారు.

**నాణ్యమైన గుడ్లను అందించడానికి చర్యలు :**



అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే కోడిగుడ్లు పక్కదారి పట్టకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కోడిగుడ్లపై ముద్ర ఏర్పాటు చేసింది. దీని ద్వారా గుడ్డు బరువు, నాణ్యత తెలిసిపోతుంది. లబ్ధిదారులకు కుళ్లిన, బరువు తక్కువ గుడ్లు పంపిణీ చేసే అవకాశాలు తక్కువగా ఉంటాయి. అంగన్వాడీ గుడ్లను బహిరంగ మార్కెట్లలో కూడా విక్రయించే పరిస్థితి ఉండదు.

**రామ్ మహేశ్వర్‌రెడ్డి,**
**జిల్లా ఇంచార్జీ సంక్షేమ అధికారి**

# రూ.3.15కోట్లతో వార్డులో అభివృద్ధి పనులు..

- 3వ వార్డు కౌన్సిలర్ దేశవాలి సతీశ్‌కుమార్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 23, ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో రూ.3.15కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు కౌన్సిలర్ దేశవాలి సతీష్‌కుమార్ తెలిపారు. బీజేపీ నాయకులు ఆదివారం 3వ వార్డులో పర్యటిస్తూ వర్షం కారణంగా ఏదో ఒక్క రోడ్డుపై గుంతలు ఏర్పడి నీళ్లు ఆగితే ఆ ఫొటోలు పెట్టి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం సరికాదని, వార్డులో రెండేండ్లలోనే నిర్మించిన రోడ్లు, డ్రైనేజీల ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. వార్డులో దాదాపు 3200 మీటర్ల పొడువున 18రోడ్లు, 1500 మీటర్ల పొడవునా డ్రైనేజీ కాలువలు నిర్మించామని తెలిపారు. బీజేపీ కౌన్సిలర్ తన వార్డు అభివృద్ధిని పట్టించుకోకుండా 3వ వార్డులో రాజకీయం చేయడం ఏంటని ప్రశ్నించారు. మున్సిపాలిటీలో 3వ వార్డు అతి పెద్దదని, దాదాపు 2వేలకు పైగా కుటుంబాలు నివసిస్తున్నాయని, కొత్తగా చాలా ఇండ్ల నిర్మాణం జరుగుతున్నద న్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో నిరంతరంగా ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇంకా చేయాల్సి ఉన్నదని స్పష్టం చేశారు. ప్రతి పనిని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చేపడుతున్నామని పేర్కొన్నారు.



3వ వార్డులో నిర్మించిన డ్రైనేజీలు



3వ వార్డులో నిర్మించిన సీసీ రోడ్లు

# 3వ వార్డులో రోడ్లు, డ్రైనేజీలు అధ్వాన్నం..

- బీజేపీ నాయకులు ఆరోపణ



3వ వార్డులో పర్యటిస్తున్న బీజేపీ నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 23, ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు సత్య నారాయణ కాలనీలో స్థానిక బీజేపీ నాయకులు ఆదివారం పర్యటించారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా ఉన్నాయని, 3,4 ఇండ్లు ఉన్న కౌన్సిలర్ ఇంటి ముందు మాత్రం సీసీ రోడ్లు వేసుకు న్నారని, మిగతా గల్లీ రోడ్లు మాత్రం వదిలేశారని ఆరో పించారు. మున్సిపల్ పాలక వర్గం నిద్రమత్తు వీడి కాలనీల సమస్యలపై దృష్టిసారించాలని నాయకులు డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో రోడ్లు మరమ్మతు చేయకుంటే తామే రోడ్లు వేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు సామల నాగరాజు, జిల్లా అధ్యక్షుడు రాపోతుల శ్రీను, కౌన్సిలర్ కుమ్మరి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, నాయకులు జగదీశ్, శ్రీనివాస్, భరత్, శంకర్, వినయ్ పాల్గొన్నారు.

# బహుజనుల పేదల కోసం కృషిచేసిన వాడు పండగ సాయన్న..

మహబూబ్‌నగర్‌లోనే త్వరలోనే మూడుకోట్లతో ముదిరాజ్ భవన నిర్మాణం: రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి



పండగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 23 ప్రభాతవార్త :** బహుజనులలోని పేదల కోసం పోరాటం చేసినవాడు పండగ సాయన్న అని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలోఉన్న గ్రీన్ బెల్ట్ వద్ద పండగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. పండగ సాయన్న ఒక ముదిరాజ్ కులానికే పరిమితం కాదని, ఆనాటి బహుజనులలో ఉన్న పేదల కోసం పోరాటం చేసినవాడని, భయంతో బ్రకుతులు ఈడ్చే బడుగు వర్గాల వారందరికి అన్నంపెట్టిన మహనీయుడని, గడీలను ఎదిరించి వారి గడులను కొల్లగొట్టి పేదవారికి పంచిపెట్టాడని అన్నారు. అలాంటి మహనీయున్ని ప్రతి ఒక్కరు పూజించాలని అన్నారు. వారి ఆశయాలకనుగుణంగానే మహబూబ్‌నగర్‌లో కులాలకతీతంగా తాము పనిచేస్తున్నామని తెలిపారు. దేశంలో గిరిజనులకు అధికారం రావాలని, రిజర్వేషన్లు కావాలని గతంలో ఎంతోమంది కృషి చేశారని, బహుజనులలోని పేదలు ఆకలితో అలమటించరాదన్న ఉద్దేశంతో పండగ సాయన్న జమీందారులను దోచి బీదవారికి పంపిణీ చేశాడని అన్నారు. అలాంటి మహనీయుని చరిత్రను ఇప్పటివరకు తొక్కి పెట్టారని, అయినప్పటికి ఆయన చరిత్ర ఈరోజు ఒక మహబూబ్‌నగర్‌లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా తెలుస్తున్నదని తెలిపారు. జిల్లాలో అన్ని వర్గాల వారు సమానంగా బ్రతికేందుకు కృషి చేస్తూ అభివృద్ధి చేస్తున్నామని, త్వరలోనే పట్టణంలో మూడుకోట్ల రూపాయలతో ముదిరాజ్ భవనాన్ని నిర్మిస్తామని, అదేవిధంగా మున్నూరు కాపు భవనాన్ని, గౌడ భవనాన్ని, పద్మశాలీ ఇలా అన్ని కులాలకు ప్రాతినిధ్యం ఇచ్చి ఆదుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేయడమే కాకుండా, ప్రజలను సైతం అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. శాసనమండలి ఉపాధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతూ పండగ సాయన్న బహుజనులందరికి ఆదర్శమని అన్నారు. ఆయన కులంకోసం కాకుండా సమాజంలోని ఆకలితో ఉన్నవారి కోసం పని చేశారని అన్నారు. గడీలను కొట్టి పేదల కోసం పని చేశారని అన్నారు. పండగ సాయన్న విగ్రహాన్ని షాద్‌నగర్, మహబూబ్‌నగర్, నవాబ్‌పేట, రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గంలో సైతం పెట్టబోతున్నట్లు తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాతనే బడులు, బలహీన వర్గాల కోసం కృషి చేసిన మహనీయుల చరిత్రలు బయటకు వస్తున్నాయని, వారికి ఆత్మగౌరవ భవనాలను నిర్మించడం జరుగుతున్నదని తెలిపారు. పండగ సాయన్న వారసులు పండుగ యాదయ్య మాట్లాడారు. ముడా ఛైర్మన్ గంజి వెంకన్న ముదిరాజ్, మున్సిపల్ ఛైర్మన్ కెసి నరసింహులు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్, ముదిరాజ్‌ల సంఘం అధ్యక్షులు కిశోర్,పండుగ సాయన్న వారసుడు నర్సింహులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె విరమించేది లేదు..

సిపిఎం డివిజన్ కమిటి సభ్యులు వర్ధం సైదులు

**లింగాల, జులై 23 ప్రభాతవార్త :** కార్మిలకు సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించేది లేదని సిపిఎం డివిజన్ కమిటి సభ్యులు వర్ధం సైదులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు సిపిఎం కమిటి ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈసందర్భంగా సిపిఎం డివిజన్ కమిటి సభ్యులు వర్ధం సైదులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం కార్మిక జెఎసి నాయకులకు చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కారం చేయకుండానే వీధిలోకి రమ్మని అనడం సరైదని కాదని కార్మికుల సమస్యలు పరిస్కారం అయ్యే వరకు సమ్మె విరమించేది లేదని ఆయన అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకోవాలని లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, కారోబార్ బిల్ కలెక్టర్‌ను పంచాయతీ సహాయ కార్యదర్శిగా నియమించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగి మరణించిన వారి కుటుంబానికి పది లక్షల నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ కనీస వేతనం 19 వేలు ఇవ్వాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ సభ్యులు చింత మహేందర్, డివైఎఫ్ఐ నాయకులు రాజు, కార్మికుల సంఘం మండల అధ్యక్షులు చంద్రగౌడ్, హుస్సేన్, భాస్కర్, బాలరాజు, బాలమ్మ, మంగమ్మ, రాజు, నరేష్, కార్మికులు పాల్గొన్నారు.

# దోపిడీ దొంగల అరెస్టు..సొమ్ము రికవరీ..!

**భూత్పూర్, జులై 23 ప్రభాతవార్త :** తాళం వేసిన ఇల్లే టార్గెట్ చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ఇరువురు దొంగలను మూసాపేట పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నట్లు భూత్పూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ తెలిపారు. దొంగిలించిన సొమ్ము మొత్తాన్ని వెనువెంటనే రికవరీ చేసినట్లు చెప్పారు. భూత్పూర్ పోలీస్‌స్టేషన్‌లో సిఐరామకృష్ణ,మూసాపేట ఎస్సై విజయ్‌భాస్కర్,భూత్పూర్ ఎస్సై శ్రీనివాస్ సమక్షంలో దొంగలను,దొంగిలించిన 8తులాల 8గ్రాముల బంగారం, కొంత నగదుతో సహా దొంగలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా సిఐ రామకృష్ణ మాట్లాడుతూ గుంటూరు,ప్రకాశం జిల్లాలకు చెందిన షేక్‌బాబావలి అలియాస్ పండు అతనిసోదరుడు షేక్‌నాగూర్ మీర్‌లు ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వరుస దొంగతనాలకు పాల్పడి పట్టుబడికేసుల నుండి తప్పించుకుని తెలంగాణలో అడుగుపెట్టి ఈనెల 16న జానంపేటకు చెందిన దాసు రాంచంద్రయ్య ఇంటిగేట్ తాళం వేసి ఉన్న ఇంటి కంపౌండ్‌లోకి దూకిఇంట్లో ఉన్న సుమారు 8 తులాల 8 గ్రాముల బంగారం, రూ. 10 వేల నగదును దోచుకోగా శుక్రవారం మధ్యాహ్నం చక్రాపూర్ గేట్‌వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా పట్టుకున్నట్లు తెలిపారు. కేసును మూసాపేట ఎస్సై విజయభాస్కర్ ఇతర పోలీస్ సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నట్లు చెప్పారు.

# మధ్యంతర భృతి (ఐఆర్)ని వెంటనే ప్రకటించాలి



**ఉట్కూర్, జులై 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో బాలికల ప్రాథమిక పాఠశాలలో జరిగిన పిఆర్‌టిఎస్ 2023 24 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణ రెండవ పిఆర్సీలో జరిగిన అన్యాయాన్ని పునరావృతం కాకుండా వెంటనే మధ్యంతర భృతిని ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పిఆర్‌టియుటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. జనార్దన్‌రెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం. లక్ష్మారెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంప్లాయ్ హెల్త్ స్కీం, 2023 డిఎస్ ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమును రద్దుచేసి ఆగస్టు 15 లోగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలులోకి తీసుకురావాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణలో ప్రారంభమైన సిపిఎస్ ఉద్యమానికి పిఆర్‌టియు సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అదేవిధంగా సిపిఎస్ రద్దు కోసం రాష్ట్ర నాయకత్వం పూర్తిస్థాయిలో కార్యాచరణ చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ సరెండర్ బిల్లులు మెడికల్ బిల్లులు జిపిఎఫ్ బిల్లులు పిఆర్సీ బిల్లులు పీఆర్సీ బిల్లులు ఈనెల 30 లోగా చెల్లించాలని లేనిపక్షంలో రాష్ట్ర నాయకత్వం ధర్నా నిరసన తెలియజేస్తామని ప్రభుత్వానికి ధర్నా నోటీసు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కె. శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి భాస్కర్, సీనియర్ కార్యకర్తలు జగన్నాథరావు, గురునాథ్, రవి,సత్యపాల్, మహేష్, గోవర్ధన్, శ్రీవిద్య, భ్రమరాంబ, మాధురి పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ చెక్కులు అందజేత



**భూత్పూర్, జులై 23 ప్రభాతవార్త :** దేవరకద్ర నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 59 లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 20 లక్షల 98 వేల 500ల విలువ చేసే చెక్కులను ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయమైన భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లో పంపిణీ చేశారు. కార్యక్రమంలో భూత్పూర్ మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వ రాజ్‌గౌడ్, సింగిల్‌విండో ఛైర్మన్ అశోక్‌రెడ్డి, మేకల సత్యనారాయణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# వనపర్తి ఆర్టీసీ డీఎంకు ఘనంగా వీడ్కోలు..

**వనపర్తి టౌన్, జులై23, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో మేనేజర్ పరమేశ్వరికి ఆర్టీసీ ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. గత ఏడాది సంవత్సరం పాటు వనపర్తి ఆర్టీసీ డిపో మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన పరమేశ్వరి ప్రత్యేక కృషితో రాష్ట్రంలోనే రెండవ స్థాయిలో డిపో ఆదాయం పెంచేందుకు కృషిచేయడం జరిగిందని ఆర్టీసీసిబ్బంది కొనియాడారు. హైదరాబాద్‌కు బదిలీపై వెళ్తున్న పరమేశ్వరికి ఆర్టీసీ సిబ్బంది సన్మానించి వీడ్కోలు పలికారు. కానాయపల్లి శ్రీ కోటిలింగేశ్వర దత్త దేవస్థానం ఆలయ ప్రధాన కార్య దర్శి కండక్టర్ రుమాల శేఖర్, డిపో మేనేజర్ పరమేశ్వరిని ఘనంగా సన్మానించారు.

# బలీద్‌పల్లిలో రెండు కుటుంబాలకు
# మంత్రి నిరంజన్‌రెడ్డి ఆర్థిక సాయం



**అడ్డాకుల, జూలై23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బలీద్‌పల్లి గ్రామంలో ఇటీవల వాకిటి శ్రీను , నడిమింటి భూదేవి అనే ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఆ కుటుంబాల ఆర్థిక పరిస్థితుల గురించి మంత్రి నిరంజన్‌రెడ్డికి గ్రామ బీఆర్ఎస్ నాయకులు వివరించడంతో తక్షణమే స్పందించిన ఆయన ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం పంపించారు. గ్రామ బీఆర్ఎస్ నాయకులు స్థానిక సర్పంచ్ పద్మ నర్సింహ, ఎంపీటీసీ గణేష్, నాయకులు ఎం.శ్రీధర్, వెంకటేష్, యాదయ్య,యువజన సంఘం అధ్యక్షులు శివ, నరసింహ, బోయ కాశన్న, శివ, కురుమూర్తి తదితరులు మృతుల నివాసానికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

# ఎంబి ఆలివ్ చర్చి ఆవరణంలో హరితహారం కార్యక్రమం

**వనపర్తి టౌన్, జులై23, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో ఎంబీ ఆలివ్ చర్చి ఆవరణంలో ఆదివారం ఆరాధన అనంతరం పాస్టర్ జానప్ప చర్చి పెద్దలు డాక్టర్ లివింగ్‌స్టన్, డాక్టర్ నిర్మల, చర్చి ఛైర్మన్ సుకన్య, సంఘస్తులతో కలిసి మొక్కలు నాటారు. గతంలో మాదిరిగానే ఈ సం.లో కూడా మొక్కలు నాటేందుకు ప్రయత్నిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి సెక్రటరీ రోనాల్డ్, ట్రెజరర్ అమృత్ సాగర్, పిడి కమలమ్మ, మాజీ కౌన్సిలర్ నిర్మల లివింగ్‌స్టన్, వనజ శ్రీ, ప్రమీల, ఎలిషదమ్, కల్పన, రేణుక, సృజన, ప్రభావతి, స్టెల్లా రాణి, పిడి జయానందం, యోబు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో సమ్మేళనానికి హాజరైన సుజేంద్రశెట్టి



**నారాయణపేట ప్రతినిధి, జులై 23 ప్రభాతవార్త :** ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ అసంఘటిత కార్మిక విభాగం తెలంగాణ రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా కెకెసి జాతీయ అధ్యక్షులు డా. ఉదిత్‌రాజ్ మాజీ ఎంపికి హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు ఉన్నారు.

